



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
ఏప్రిల్ 17, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతకు

# అనుమతులు తీసుకున్నారా? లేదా?

ఒకవేళ తీసుకోకుంటే అక్కడే తాత్కాలిక జైలుకట్టి అధికారులను 6 నెలలు జైలుకు పంపుతాం

ఈ కేసు విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

1996 నాటి తమ తీర్పునకు భిన్నంగా ప్రవర్తించిన అధికారులంతా బాధ్యులవుతారని హెచ్చరిక


సీఎస్‌ను చర్యల నుంచి కాపాడాలనుకుంటే పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని ఆదేశం

ఫేక్ వీడియోలు సర్క్యులేట్ చేశారన్న ప్రభుత్వ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం

వందలకొద్దీ బుల్డోజర్ల వల్ల జంతువులు భయభ్రాంతులకు గురయ్యాయని వెల్లడి

పరుగులు తీసిన వాటిని కుక్కలు కరిచిన వీడియోలు చూసి చలించిపోయామని వ్యాఖ్య

భూములపై యథాతథ స్థితి కొనసాగింపు.. తదుపరి విచారణ మే 15కు వాయిదా



న్యూఢిల్లీ: 'అభివృద్ధి పేరుతో మూడు రోజుల్లోనే వందల బుల్డోజర్లను ఉపయోగించి 100 ఎకరాల్లో చెట్లను తొలగించారు. చెట్ల నరికివేతను ఏ రకంగానూ సమర్ధించుకోవాలని చూడొద్దు. చెట్ల నరికివేతకు అసలు అనుమతులు తీసుకున్నారా లేదా? ఈ ప్రశ్నకు మాకు సూటిగా సమాధానం చెప్పండి. ఒకవేళ అనుమతులు తీసుకోకపోయి ఉంటే మాత్రం అందుకు బాధ్యులైన అధికారులందరినీ జైలుకు పంపుతాం. వారి కోసం అదే ప్రాంతంలో తాత్కాలిక జైలు నిర్మించి మరీ ఊచలు లెక్కబెట్టిస్తాం'అంటూ కంచ గచ్చిబౌలి భూముల కేసులో రాష్ట్ర ప్రభుత్వంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జార్జ్ అగస్టీన్ మసీలతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో 1996లో తామిచ్చిన తీర్పునకు విరుద్ధంగా ప్రవర్తించిన అధికారులే బాధ్యులవుతారనే విషయాన్ని మర్చిపోవద్దని హెచ్చరించింది. వంద ఎకరాల్లో అటవీ సంరక్షణ కోసం చట్టప్రకారం తీసుకున్న చర్యలేమిటో చెప్పాలని ఆదేశించింది. తాము చేపట్టబోయే తీవ్ర చర్యల నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, ఇతర కార్యదర్శులను కాపాడాలనుకుంటే 100 ఎకరాల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని తేల్చిచెప్పింది. పునరుద్ధరణకు సంబంధించిన ప్రణాళికతోనే మా ముందుకు రావాలని స్పష్టం చేసింది. కంచ గచ్చిబౌలి వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. సుమారు అరగంటపాటు సాగిన వాదనల అనంతరం కేసు విచారణను మే 15కు వాయిదా వేసింది. అప్పటివరకు స్టేటస్ కో కొనసాగుతుందని తెలిపింది. చెట్ల తొలగింపుపై తమ ఆదేశాలతో క్షేత్రస్థాయిలో పర్యటించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సీఈసీ) సమర్పించిన నివేదికపై తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసేందుకు 4 వారాల గడువు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ, మేనక గురుస్వామి, 'బీ ద ఛేంజ్ వెల్ఫేర్ సొసైటీ'పిటిషన్ తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు, పి.మోహిత్‌రావు, మరో పిటిషన్

(మిగతా 2వ పేజీలో)




# రూ.29 వేల కోట్ల 'గ్రీన్' పెట్టుబడులు

'ఎకోరెన్' ఆధ్వర్యంలో 5,579 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు,

జీపీఎస్ఆర్ ఆర్య ఆధ్వర్యంలో 15 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల స్థాపన

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో

ఆయా కంపెనీలతో రెడ్కో 4 ఎంఓయూలు

హైదరాబాద్: రాష్ట్రంలో రూ.29,000 కోట్ల భారీ పెట్టుబడులతో 5,579 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతోపాటు 15 కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల స్థాపనకు ముందుకొచ్చిన రెండు ప్రైవేటు వ్యాపార సంస్థలతో రాష్ట్ర పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (రెడ్కో) పరస్పర అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసుకుంది. తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్‌లో బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో రెడ్కో ఈ మేరకు మొత్తం నాలుగు ఎంఓయూలు కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుల స్థాపనతో రాష్ట్రంలో 19,200 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎకోరెన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.27,000 కోట్ల పెట్టుబడులతో మొత్తం 5,579 మెగావాట్ల సామర్థ్యంతో మూడు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు మూడు ఎంఓయూలు కుదుర్చుకుంది. సంగారెడ్డి, నారాయణపేట జిల్లాల్లోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం 3,279 మెగావాట్ల పవన- సౌర హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టులను

(మిగతా 2వ పేజీలో)



# పర్యావరణ పరిరక్షకుల విజయమిది

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నం

వన్యప్రాణుల పట్ల నం.1 విలన్ రేవంత్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 16 : కంచ గచ్చిబౌలి అటవీ భూముల అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, ఇది వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణకు పాటు పడే ప్రతి ఒకరికీ దకిన విజయమని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను ప్రభుత్వం పునరు ద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఆయన ఎక్స్ వేదికగా బుధవారం సంతోషం వ్యక్తంచేశారు. వన్యప్రాణులను కాపాడాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, రాష్ట్ర వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్‌కు ఆదేశాలివ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో

(మిగతా 2వ పేజీలో)

## స్మితా సబర్వాల్‌కు నోటీసులు





## వక్ఫ్ పిటిషన్లపై విచారణ..

# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



## కేసు క్లియరెన్స్ రేట్..

# 100%

తెలంగాణలోని న్యాయస్థానాల ఘనత

న్యాయవ్యవస్థ పనితీరులో రెండోస్థానం

మహిళా జడ్జీల్లో రాష్ట్రమే నంబర్ వన్

ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025లో వెల్లడి

నూటికి నూరు శాతం కేసులను పరిష్కరిస్తూ న్యాయవ్యవస్థ పనితీరులో తెలంగాణ ద్వితీయస్థానం సాధించింది. గతంలో 5 స్థానంలో ఉండగా ఆ స్థానాన్ని మెరుగుపర్చుకుంది. వరు సగా మూడేళ్లుగా 100% కేసు క్లియరెన్స్ రేట్‌ను సాధిస్తోంది. ఈ వివరాలను ఇండియన్ జస్టిస్ రిపోర్ట్%-% 2025 తాజా నివేదికలో వెల్లడించింది. 2025 జన వరి నాటికి దేశంలో పెండింగ్ కేసుల సంఖ్య 5.1 కోట్లు దాటిందని.. జడ్జీల నియామకంలో జాప్యం, జనాభాకు సరిపడా న్యాయమూర్తులు లేకపోవడమే దీనికి ప్రధాన కారణాలని అభిప్రాయపడింది. ఆన్‌లైన్ విచారణతో.. కరోనాతో వచ్చిన వర్చువల్ విచారణలు.. ఆ తర్వాత వచ్చిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల కారణంగా కేసుల విచారణ వేగం పుంజుకుంది. ఏటా నమోదవుతున్న కేసుల సంఖ్య ను మించి పిటిషన్లు పరిష్కరిస్తూ ముందుకెళ్తోంది. దీంతో హైకోర్టుతో పాటు సబార్డినేట్ కోర్టుల్లో కేసుల పరిష్కార రేటు మెరుగుపడింది.

**అధ్యయనం జరిగిందిలా...**

కామన్వెల్త్ హ్యూమన్ రైట్స్ ఇనీషియేటివ్, విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ, టీఎస్-ప్రయాస్, హౌ ఇండియా లీవ్స్,

(మిగతా 2వ పేజీలో)







## సామాజిక సంకల్పాలకు ప్రతీకగా

# డాక్టర్ పి.అనుహ్యా రెడ్డి

విజ్ఞాన స్వరూపమైన నాయకత్వానికి ప్రతినిధిగా..

స్వీయ ప్రతిభ, సేవా మౌల్యం, ప్రజల పట్ల ఉన్న అపార ప్రేమను రాజకీయ రంగంలో జతచేసి ముందుకు సాగుతున్న యువ నాయకురాలు

యువ నాయకురాలు డాక్టర్ పి. అనుహ్యా రెడ్డిపై వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ ప్రత్యేక కథనం!

వ్యక్తిత్వ పరంగా గంభీరత, సామాజిక బాధ్యతపట్ల నిబద్ధత, మార్పును కలిగించే మానవతా దృక్పథం ఆమెను ఈ తరం మహిళా నాయకుల్లో ప్రత్యేక స్థానంలో నిలబెడుతున్నాయి.

**ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నాయికత్వం**

ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, వారి బాధలను తనవిగా అర్థం చేసుకుని, సమస్యలపై ప్రామాణికంగా స్పందించే డాక్టర్ పి. అనుహ్యా రెడ్డి ప్రజల గుండెల్లో ఒక నమ్మకమైన గొంతుగా నిలిచారు. నాయకత్వం అంటే అధికారపీఠం కాదు, అది బాధ్యతను మోయడమేనని ఆమె ఆచరణలోనే నిరూపిస్తున్నారు.

సామాజిక సందేశాత్మక సినిమా వేడుకల్లో పాల్గొనే డా, పి. అనుహ్యా రెడ్డి, తమ సాన్నిహిత్యంతో వేదికను కాంతివంతం చేశారు. ఆమె పంచిన ఆలోచనలు, వినిపించిన మాటలు అక్కడున్న వారందరినీ ఆలోచనలో ముంచెత్తాయి.

**వేదికపై ఒలికిన ఆలోచనల వెలుగు"**

సినిమాలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజానికి మార్గదర్శనం చేయగల వేదికలుగా నిలవాలి,అని పి. అనుహ్యా రెడ్డి పేర్కొన్న సందేశం, మర్మాన్ని తాకినంత పనైంది. "ప్రతి కథ ఒక సామాజిక బాధ్యతను మోసుకెళ్లే ప్రయాణం కావాలి" అనే ఆమె భావనకు ప్రేక్షకులంతా మనస్ఫూర్తిగా స్పందించారు.

**సామాజిక బాధ్యత ఉన్న కథలపై ఆమె తాత్విక అభిప్రాయాలు**

సినిమాలు సామాజిక అంశాలను చర్చించాలి

సామాజిక సమస్యల పరిష్కారానికి కథలు మార్గం చూపాలి. ప్రేక్షకుల మనోభావాలను స్పృశించే విధంగా సందేశాలు ఉండాలి

మార్పును కలిగించే శక్తి కథల్లోనే దాగి ఉంటుంది

శ్రద్ధతో కూడిన సాయంత్ర వేడుక ఆ వేడుక ఆమె మౌనమైన గొంతుతో గంభీరతను సంతరించుకుంది. ఆమె మాట్లాడిన ప్రతి మాట వినిపించిన వారు మౌనంగా తలదించుకుని ఆమోదించారు. ఒక సామాజిక చైతన్యాన్ని రేకెత్తించిన వేడుకగా అది నిలిచిపోయింది.

**ఉపసంహారం**

సామాజిక సంకేతాలతో కూడిన కథలు ప్రజల మనస్సులపై గాఢమైన ప్రభావం చూపగలవని, అటువంటి ప్రయత్నాలకు తాను అహర్నిశలు మద్దతుగా నిలుస్తానని పి. అనుహ్యా రెడ్డి స్పష్టం చేశారు. ఆమె ఓ నాయకురాలిగా కాకుండా, మార్పుకు మూలంగా నిలవగల వ్యక్తిగా తన ముద్ర వేసారు. వేదికపై ఆమె ఉనికి, సందేశం, పదాల తడసుఅన్నీ కలిపి ప్రజలకు ఒక ఆత్మీయ సాయంత్రాన్ని అందించాయి.

## కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతకు

# అనుమతులు తీసుకున్నారా? లేదా?

అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

# బీఆర్ గవాయ్.. కొలీజియం సిఫార్సు

ఢిల్లీ: సుప్రీంకోర్టు తదుపరి చీఫ్ జస్టిస్‌గా భూషణ్ రామకృష్ణ గవాయ్ బాధ్యతలు చేపట్టను న్నారు. మే13న కానున్న ప్రస్తుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా రిటైర్ కానున్నారు. తదుపరి సీజేఐగా జస్జిస్ గవాయ్ పేరును కొలీజియం సిఫార్సు చేసింది. అనం తరం, కొలీజియం తన ప్రతిపాదనను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేసింది. కొలీజి యం సిఫార్సుకు అనుగుణంగా కేంద్రం జస్టిస్ గవాయిని తదుపరి సీజేఐగా నియమించింది. దీంతో సీజేఐ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ అనంతరం సుప్రీం తదుపరి సీజేఐ జస్జిస్ గవాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

**ఆరు నెలల పాటు సుప్రీం సీజేఐగా జస్జిస్ గవాయ్**

కేంద్రం నిర్ణయంతో జస్టిస్ గవాయ్ సుమారు ఆరు నెలలు ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగనున్నారు. ఆయన నవంబరులో పదవీవిరమణ చేయనున్నారు. 2007లో భారత అత్యున్నత న్యాయస్థాన పదవిని చేపట్టిన జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత, ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టే రెండో దళితుడు జస్టిస్ గవాయ్.

**జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రస్థానం**

మహారాష్ట్రలోని అమరావతికి చెందిన జస్టిస్ గవాయ్ 1985లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారం భించారు. ప్రముఖ న్యాయవాది, మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రాజా భోన్సాలేతో కలిసి పనిచేశారు. 1987 నుండి 1990 వరకు ముంబై హైకోర్టులో స్వతంత్ర న్యాయవాదిగా పని చేశారు. 1992లో నాగ్‌పూర్ బెంచ్‌లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా, అదనపు పబ్లిక్ ప్రాసి క్యూటర్‌గా నియమితులయ్యారు. 2000లో ప్రభుత్వ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహ రించారు. 2003లో హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ నియమితులయ్యారు. 2005లో శాశ్వత న్యాయమూర్తిగా ప్రమోషన్ పొందారు. 2019లో సుప్రీంకోర్టుకు ప్రమోట్ అయ్యారు. త్వరలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బీఆర్ గవాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.



## నేటినుంచి

# భూభారతి అవగాహన సదస్సులు

భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుడూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.

## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

## సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు



హైదరాబాద్,ఏప్రిల్16 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు- తెలిపారు. అయితే, నోటీసులో పేర్కొన్న విషయాలను ఇప్పుడే బయటపెట్టలేమని స్పష్టం చేశారు. సెక్షన్ 179 ప్రకారం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి, సంబంధిత వ్యక్తులను స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ స్టేషన్‌కు హాజరయ్యేలా పిలిచే అధికారం కలిగి ఉంటాడు. ఈ నిబంధనల ఆధారంగానే స్మితాకు నోటీసు పంపినట్లు- తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రజా చైతన్యాన్ని కలిగించే భాగంలో ఉన్న ఒక అధికారికి నోటీసు రావడం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏఐ చిత్రాన్ని షేర్ చేయడం వల్ల నేరపూరిత చర్యలకు దిగడమేంటన్న ప్రశ్నలు కూడా తెరపైకి వచ్చాయి.



## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ కు శుభాకాంక్షలు తెలిపిన సాయిజెన్ శేఖర్

నాచారం, ఏప్రిల్ 16 ( వార్త మిర్రర్ ) :ఎమ్మెల్సి గా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారుడు దాసోజు శ్రవణ్ తెలంగాణ జాతిపిత గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదాలతో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా వారిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడమైనది.



## ఐదవ రాష్ట్రస్థాయి చిత్రలేఖనంలో బంగారు పతకాలు లిలిఖిత వేసిన మతసామరస్యం చిత్రానికి బెస్ట్ అవార్డు

మిర్యాలగూడ ,ఏప్రిల్ 16:-( వార్త మిర్రర్) పాండిచ్చేరి ఆర్ట్ అకాడమీ ఇటీవల పాండిచ్చేరి వారు నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి పెయింటింగ్ పోటీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం చెందిన విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు వివిధ విభాగాలలో బెస్ట్ అవార్డులు పతకాలు సాధించారు. కే లిఖిత (9వ తరగతి) వేసిన మతసామరస్యం చిత్రానికి బెస్ట్ అవార్డు, మెమెంటో ప్రశంసా పత్రం లభించాయని చిత్రకారుడు ఇనుగుర్తి విజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా సిహెచ్ శృతి కీర్తన (10వ తరగతి) విద్యార్థిని వేసిన ఓల్డ్ మ్యాన్ చిత్రానికి, కె తేజస్వి (4 వ తరగతి) వేసిన జాతీయ సమైక్యత చిత్రానికి బంగారు పత కాలు 20 మంది బాల,బాలికలకు ప్రశంస పత్రాలు లభించినట్లు చిత్రకారు విజయ్ కుమార్ తెలిపారు. అవార్డులు, బంగారుపతకాలు సాధించిన విద్యార్థినిలను అభినందించి, స్వీట్స్ తినిపించారు.




## ప్రతిరోజు భోజనంలో సమతుల్యమైన ఆహారం ఉండేలా చూసుకోవాలి

మిర్యాలగూడ ఏప్రిల్ 16:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ సంతోషనగర్ కేంద్రం పరిధిలో ఎన్ఎస్పి క్యాంపులో పోషణపక్షం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆదేశానుసారం బుధవారం నిర్వహిచించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపెర్వైజర్ లీలాకుమారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలితంతలు, కిషోరబాలికలు, 6 సంవత్సరాల పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ప్రతి రోజు ఆహారంలో మిల్లెట్స్, చిరుధాన్యాలు, ఆకుకూరలు, నువ్వులు, పల్లీలు బెల్లం తీసుకోవాలని, ఇవి తీసుకోవటం వలన రక్తహీనతను నివారించ వచ్చున్నారు, గర్భిణీ 3నెలల నుండి డెలివరీ అయ్యి బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు మంచి ఆహారం తీసుకున్నచో బిడ్డ ఎలాంటి అనారోగ్యంకు గురి కాకుండా కాపాడుకోవచ్చున్నారు, వయసుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు ఉండాలని గ్రోత్ పర్యవేక్షణ గురించి అవగాహన కల్పించారు. ప్రసవమైన గంటలోపు ముర్రుపాలు కచ్చితంగా బిడ్డకు ఇవ్వవాలని, 6నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని ఇతర ద్రవాలు ఇవ్వొద్దని, 6నెలల నుండి 24 నెలలవరకు తల్లి పాలు, బాలామృతం, గ్రుడ్డు అదనపు ఆహారం ఇస్తువుండాలని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లతీఫా సుల్తానా, పద్మావతి, లక్ష్మి, రజిని, స్వరూప. ఆర్పి సుధ పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతానికి వాల్ పెయింటింగ్ వేస్తున్న ఎమ్మెల్సీ కవిత

### ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే ఆవిర్భావ సభకు ఇంటికొకరు తరలిరావాలని పిలుపు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు క్యాడర్ ను ఆహ్వానిస్తూ కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, బిఆర్ఎస్ రజోత్సవ సభను విజయవంతం చేయాలి అనే నినాదాన్ని వాల్ పెయింటింగ్ రాసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ సభకు నాయకులు, కార్యకర్తలు ఇంటికొకరు తరలిరావాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్సీ కవిత

# బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 16 ...రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ లో బాబు జగ్జీవన్ రామ్ యువ జన సంఘం అధ్యక్షులు జొన్నాడ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మహనీయుడు ప్రపంచ మేధావి డా. బి. ఆర్. అంబెడ్కర్ 134 వ జయంతి ఉత్సవానికి క ముఖ్యఅతిథిగా మహేశ్వరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీకాంత్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధాకర్ సూపర్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పాల్గొని .అంబేద్కర్ గ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఎమ్మార్పీఎస్ తొలిదశ ఉద్యమకారులకు వారి చేతుల మీదుగా జ్ఞాపిక అందజేసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన త్యాగం మనం మర్చిపోలేనిదని ఆయన దేశానికి ఎనలేని సేవలు చేసి మొదటి న్యాయశాఖ మంత్రిగా పురుషులతోపాటు మహిళలందరూ కూడా సమానంగా వారికి హక్కులు కల్పించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ రని ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ చూపిన బాట లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల రాజు గడ్డం వెంకటేష్ తిమ్మని గిరీశ్ నిరుడి శ్రీరాములు బాల్నింగని జంగయ్య, ఎర్ర జగన్,పగడాల ఉమేష్ ఇబ్రహీం గిరి గురువని నర్సింగ్ రావు బొర్ర రవి, కొప్పుల సురేందరు,సంఘం నాయకులు నీరుడు నాగేష్, గడ్డం రవి గూడూరు నాగార్జున,



మరాఠి నర్సింగ్ రావు, గురువని జంగయ్య కిన్నెర అనిల్, క్యారాగారి శ్రీధర్, నిరుడు సురేష తిమ్మని రాజ కుమార్, తిమ్మని సురేష్, శ్రీకాంత్ ప్రవీణ్ తదితరులు కమిటి సభ్యులు నాయకులు బాలాపూర్ గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.



## మట్టిలో మాణిక్యం సింగర్ స్వాతి గౌడ్ కు దార్వి స్టూడియోలో చిరు సన్మానం

### టాలెంట్ ఉన్న వారిని వెలుగులోకి తేవడమే మా లక్ష్యం -పులమోని స్వామి ముదిరాజ్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

దార్వి స్టూడియోలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన, మట్టిలో మాణిక్యం సింగర్ స్వాతి గౌడ్ ను దార్వి స్టూడియో ( సీఈవో ) పులమోని స్వామి ముదిరాజ్, ఇంటర్వ్యూ అనంతరం స్టూడియోలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దార్వి స్టూడియో అధినేత పులమోని స్వామి ముదిరాజ్ మాట్లాడుతూ స్వాతి గౌడ్ లాంటి మన చుట్టూ ఎంతోమంది టాలెంట్ ఉండి కూడా మరుగున పడి ఉన్నారు అలాంటి వారిని వెలుగులోకి తీసుకురావడమే దార్వి, స్టూడియో యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. ఏ రంగంలో అయినా టాలెంట్ ఉన్న వారిని వెలుగులోకి తీసుకురావడానికి దార్వి స్టూడియో పనిచేస్తుందని అన్నారు. దార్వి స్టూడియో ని అందరూ అభినందిస్తూ ఆశీర్వదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతిభా మ్యూజిక్ సీఈవో ఈదుల కిరణ్ ముదిరాజ్ మరియు సలహాదారులు, యాంకర్ వరప్రసాద్, క్రాంతి పాల్గొన్నారు



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి ఏప్రిల్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం తర్నికల్ తండా గ్రామ పంచాయతీకి చెందిన రాత్లావత్ జంకూ భర్త చిన్యా నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్యా నాయక్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి దాన సంస్కారాల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఎవరు అధైర్య పడగవద్దని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ ,మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు రుక్కుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్యనాయక్, దేవయ్య, కృష్ణ, భాస్కర్,నేనావత్ భాను, చిన్యానాయక్, పాండు నాయక్, సక్రు నాయక్,సాంబ నాయక్, చంద్రయ్య, రవి నాయక్, అత్యా నాయక్, రామ్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణాన్ని బలిగొన్న వాటర్ ట్యాంకర్.



మాదాపూర్ వార్త మిర్రర్ : ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరిని నిర్లక్ష్యంతో వేగంగా నడుపుతున్న వాటర్ ట్యాంకర్ డీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న గర్భిణి మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి గాయాలపాలయ్యాడు. ఈ సంఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ టవర్ బస్సు స్టాండ్ దెగ్గర చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మాదాపూర్ కు చెందిన శ్రీనివాస్ (40) వాటర్ సప్లై చేసేందుకు నిర్లక్ష్యంతో వాటర్ ట్యాంకర్(టి ఎస్ 12 యూడి 9580) ను వేగంగా నడుపుతున్నాడు. పర్వత్ నగర్ లో నివాసం ఉంటున్న మనీష్ కుమారి(24) అదే మార్గం లో ద్విచక్ర వాహనం(స్ప్లెండర్ ప్లస్ టిజి 08 ఈ 0415) పై దవాఖానకు వెళుతుండగా వాటర్ ట్యాంకర్ వెనకాల నుండి వేగంగా వచ్చి డీ కొట్టింది. దీంతో మనీష్ కుమారి అక్కడికక్కడే మృతి చెందగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న శ్రీకాంత్ కుమార్ అనే వ్యక్తి కి గాయాలయ్యాయి. దీంతో పోలీసులు ట్యాంకర్ డ్రైవర్ ను అదుపులోకి చేసుకొని కేసు నమోదు చేసుకొని డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.




## ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో పోషణ పక్షం

మిర్యాలగూడ ఏప్రిల్ 16:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం కింద అంగన్వాడిలు, ప్రీస్కూల్ పై బుధవారం అవగాహన కల్పించారు. ఈదులగూడెం విద్యానగర్, హౌసింగ్ బోర్డు, గాంధీనగర్ సెక్టార్ నుండి పిపోపాసులదిబ్బలో పరిశుభ్రతపై స్థానికంగా ఉన్న సమభవన సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ ఏడాది నుండి అంగన్వాడిలలో ప్రీ స్కూల్ విద్య అందించనున్నంది పిల్లలను చేర్పించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతి, నర్మద, చిన్నమ్మ, లతా, తుడి అరుణ, హెల్పర్లు జి.లక్ష్మి, విజయలక్ష్మి లక్ష్మీకాంతం ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## రక్తదాన శిభిరం లో పాల్గొన్న వైద్యులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : వైద్యం చేసి ప్రాణాలు నిలపాల్సిన వైద్యులే సాక్షాత్తు రక్తదానం లో పాల్గొని అందరికి ఆదర్శనంగా నిలిచారు. కొండాపూర్‌లోని జిల్లా ఆసుపత్రి లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి అనురాగిణి రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ చంద్రకృష్ణ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి ప్రవీణ్ ల సమక్షంలో వైద్యషిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. రోగుల ప్రయోజనం కోసం అనేక మంది వైద్యులు మరియు సిబ్బంది రక్తదానం చేశారు.వైద్యసేవలు చేయాల్సిన వైద్యులే రక్తదానం చేయడం గొప్పవిషయం అని మెడికల్ సూపరిండెంట్ అనురాగిణి రెడ్డి అన్నారు.



## క్రికెట్ అకాడమీని ప్రారంభించిన కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాయదుర్గం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలు ముఖ్య అతిదులుగా పాల్గొని క్రికెట్ అకాడమీ నీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు క్రికెట్ ఆడిన అనంతరం మాట్లాడుతూ క్రీడలకు తల్లితండ్రులు బాల్యం నుండే పిల్లలను ప్రోత్సాహించాలని. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి అవసరమైన శిక్షణ ఇవ్వడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మొహమ్మద్ తౌఫిక్, అర్జున్ మరియు దారుగుపల్లి నరేష్, శ్యామ్లెట్ పాండు, సలావుద్దీన్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19 న పోలేపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం:




చందంపేట ఏప్రిల్ 16 వార్త మిర్రర్ నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఈనెల 19వ తేదీ శనివారం నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత మెడికల్ క్యాంపును జిల్లా పోలీస్ శాఖ వారు నిర్వహిస్తున్నట్లు చందంపేట ఎస్సై సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజల అవసరాల కోసం అన్ని రకాల వ్యాధులకు ఆరోగ్యపరమైన సమస్యలకు సంబంధించిన చికిత్స కోసం ప్రముఖ హాస్పిటల్ లో సేవలు అందిస్తున్న డాక్టర్లచే చికిత్స చేయబడుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని అదేవిధంగా ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.



## గులాబీ పూలు అందజేసి బి ఆర్ ఎస్ రజోత్సవ సభకు యువకులను, పార్టీ అభిమానులను ఆహ్వానించిన బి ఆర్ ఎస్ నేత మాధవరం నరసింహారావు

ఎల్బీనగర్, 16 ఏప్రిల్:ఈనెల 27 వ తేదీన వరంగల్ లో జరిగే టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా యువజన విభాగం మాజీ అధ్యక్షులు మాధవరం నరసింహారావు ఆధ్వర్యంలో గులాబీ పూలు అందజేసి యువతను బహిరంగ సభకు ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర జిల్లాల నుండి ప్రజల, పార్టీ అభిమానులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని మాధవరం నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కావేటి రమేష్, వెంకట్ రెడ్డి, మేకల శ్రీకాంత్, చేకూరి భాస్కర్, ప్రశాంత్ రావు, రాఘవేందర్ రెడ్డి, ఉదయ రెడ్డి, శివకుమార్, మనోహర్, నాని తదితరులు పాల్గొన్నారు.



## ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా

## -కందుకూరులో కేఎల్ఆర్ కు మొరపెట్టుకున్న వికలాంగుడు.

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 16 ...
గత ప్రభుత్వ హయాంలో దివ్యాంగులకు ఫించన్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు.
కందుకూరు మండల కేంద్రంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో ఉన్న కిచ్చెన్నను కలిసి వికలాంగుడు తన బాధను మొరపెట్టుకున్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... 10ఏళ్లు అధికారంలో ఉండి రేషన్ కార్డులు, ఫించన్ల విషయంలో బీఆర్ఎస్ నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు.ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దివ్యాంగుల ఫించన్ వెంటనే అందేలా అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు సహా నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.



## వివేకావర్ధిని ఉన్నత

## పాఠశాలను సందర్శించిన ఎన్ సి సి కమాండింగ్ ఆఫీసర్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 16
కరీంనగర్ 9టి బెటాలియన్ కరీంనగర్ కమాండింగ్ ఆఫీసర్ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఎన్సిసి శిక్షణ పొందిన, పొందుతున్న విద్యార్థులను వార్షిక తనిఖీ చేయటం జరిగింది. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఎన్ సీసీ మంచి క్రమశిక్షణ తో పాటు సేవాభావం మరియు ఉపాధి అవకాశాలకు కూడ ఉపయోగపడుతుందనిబెటాలియన్ ఆఫీసర్ సీఓ ఏ.కే జయంత తెలియజేశారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం మాట్లాడుతూ రాయికల్ మండలంలో ఎన్ సీసీ యూనిట్ కలిగిన ఏకైక పాఠశాల వివేకవర్ధిని అని, శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సూచనలు ఇవ్వటం జరిగిందని, పాఠశాల స్థాయి నుంచి వచ్చే సర్టిఫికెట్ వల్ల విద్యార్థులకు పై చదువులకు అవకాశాలు.. ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని కాబట్టి తల్లిదండ్రులు ఈ విషయమును గమనించి మీ మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడుతారని అన్నారు.. శిక్షణ పూర్తి చేసి పరీక్ష లో ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులను కమాండింగ్ ఆఫీసర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కుందారపు శ్రీనివాస్, ఉపేందర్, వై.వి రావు, మోర విజయ్, నవీన్, భీమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన

## దాసోజుకు శ్రవణ్ అభినందనలు తెలిపిన ఆలకుంట హరి

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఏప్రిల్ 16...మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ ను బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆలకుంట హరి కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు పార్టీలో కష్టపడ్డ వారిని గుర్తించి పదవులు ఇస్తారని మరోసారి నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రుజువు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుగుల ప్రశాంత్, దూగుంట్ల నరేష్, వీరేష్ మొదలైన వారు పాల్గొని శ్రావణ్ కు శుభాకాంక్షలు తెలిపారు.





## బి ఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

## వరంగల్ సభ విజయమే మన లక్ష్యం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 16విద్యార్థి విభాగం, యువజన శక్తి చేపట్టిన యాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ తనంతరం మాట్లాడుతూ 27వ తేదీన వరంగల్ లోజరగబోయే బి ఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ విజయవంతం చేయాలి బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం చేపట్టిన పాదయాత్ర ప్రజల్లో విశేష స్పందన వస్తుంది. యువశక్తి సందేశం రాష్ట్రం కోసం, నాయకత్వం కోసం, ప్రజల భవిష్యత్ కోసం యువత చూపుతున్న అంకితభావం అభినందనీయం. కెసిఆర్ నాయకత్వం లో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిది. అందుకే వరంగల్ సభను ఘనంగా జరిపేందుకు ప్రతి కార్యకర్త ఒక్క అడుగు వేయాలి" అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 16చౌటుప్పల్ మండల స్వాములవారి లింగోటం, నేలపట్ల, మందోళ్ల గూడెం,గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కలిసి ప్రారంభించారు. సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2320/- బి గ్రేడ్ 2300/- పొందాలని తెలియజేశారు. రైతులు తమ ధాన్యంలో తాలు, పెడ్డ, రాళ్లు లేకుండా శుభ్రపరుచుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల వ్యవసాయ అధికారి ఎం ఎమ్ నాగరాజు, సింగల్ విండో డైరెక్టర్లు బోరెం నర్సి రెడ్డి ,వెంకటయ్య డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, చప్పిడి సంజీవరెడ్డి,ఢిల్లీ చంద్రకళ బోయ పాండు,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి,చెన్నబోయిన వెంకటేశం, గిరకంటి నిరంజన్ గౌడ్,ముప్పిడి శీను,వెలగ రాజశేఖర్ రెడ్డి,పాశం సంజీవ, బోరం ప్రకాష్ రెడ్డి, కోడెం రాములు, కొత్త పర్వతాలు, చిన్నం బాలరాజు,పబ్బతి ఆంజనేయులు,బొడిగ ఆనంద్ గౌడ్, యాట యోగానందం,బీమిడి ప్రదీప్,బొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాఘవ రెడ్డి,బాతరాజు లింగస్వామి,బాతరాజు యాదయ్య,బి ప్రతాప్ రెడ్డి, తూర్పింటి యాదయ్య, పల్చం రమేష్,కార్యదర్శి వై రమేష్, ఏఈఓ శంకరయ్య, ఆయా గ్రామాల రైతులు ఇన్చార్జులు,పి నరేష్,శ్రీశైలం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని స్థాయిలలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తున్నాం

**పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా పసెండ్ల శ్రీనివాస్, ఇన్చార్జి గా కోమటిపల్లి సదానందం లను నియమించారు ...**

**త్వరలోనే పూర్తి స్థాయి కమిటీల నియామకం, బీసీల బహిరంగ సభ .. బీసీ రాజ్యాధికార సమితి**



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...బీసీ రాజ్యాధికార సమితి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ నేతృత్వంలో బుధవారం అమర్ చ%శీ%ద్ కళ్యాణ మండపంలో నిర్వహించిన పెద్దపల్లి ముఖ్య నాయకుల సమావేశానికి బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..కులగణనతో తెలంగాణాలో సామాజిక విప్లవం మొదలయ్యిందని దాసు సురేశ్ పేర్కొన్నారు.. అయితే రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయానికి, రాష్ట్రంలో అమలు అవుతున్న సామాజిక న్యాయానికి ఏ మాత్రం పొంతనలేదని ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు దక్కాల్సిన 42% అవకాశాలను , 4% జనాభా ఉన్న ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి అప్పచెప్పటం ఏ విధమైన సామాజిక న్యాయమో ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఇటీవల నియమించిన యూనివర్సిటీల వైస్ ఛాన్సులర్లు,లోకాయుక్త, సీఎంఓ (ముఖ్యమంత్రి) కార్యాలయ అధికారులు,కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్యే, ఎంపీల కేటాయింపులు, ఉదయపూర్ డిక్లరేషన్ ఉల్లంఘన తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్న లోపభూయిష్ట విధానాలకు తార్కాణం అన్నారు.రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను, క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు.. తదుపరి కమిటీల నిర్మాణ భాధ్యతల నిర్వహణకై జిల్లా కన్వీనర్ గా పసెండ్ల శ్రీనివాస్ , ఇంచార్జ్ గా కోమటిపల్లి సదానందంలను ఏకగ్రీవంగా నియమించారు ..తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా లిఫార్ములా 21లిను అనుసరించి అన్ని కొత్త జిల్లాల్లో, నియోజక వర్గాలలో, మండలాలలో ప్రతీ యూనిట్ లో 21 మంది ముఖ్యులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్యవర్గ నిర్మాణం పూర్తయిన వెంటనే క్యాడరుకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు..తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల పర్యటనలను విజయవంతంగా పూర్తిచేసి సంభందిత కమిటీలను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఈ ప్రక్రియకు కొనసాగి%శీ%పుగా నూతన జిల్లాల పర్యటనలను ప్రారంభిస్తున్నట్లు దాసు సురేష్ తెలిపారు. తథనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపు దిశగా తమ భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్య రాజగోపాల్, పరికిపండ్ల అశోక్ ,రాష్ట్ర మహిళా సభ్యురాలు జంగోని స్వరూప, కరీంనగర్ మహిళా సభ్యులు ఆయిలా ప్రసన్న , వి లక్ష్మి,ఉత్తర తెలంగాణ ఇన్చార్జి బుర్ర కుమార్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుపు గంటి శ్రీధర్, హన్మకొండ మండల ఇన్చార్జి గోవిందుల జనార్ధన్,పెద్దపల్లి బిసి నాయకులు కోమటి పల్లి సదానందం,కన్నం శ్రవణ్ కుమార్, పసేట్ల శ్రీనివాస్,సబ్బు సతీష్, జితేందర్ , దిలీప్, ఎండి మునీర్ తదితర నాయకులు పాల్గొన్నారు..

# శ్రీ మానస పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో శాఖాహారం పై అవగాహన ర్యాలీ



దేవరకొండ ఏప్రిల్ 16 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో శ్రీ మానస పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో శాఖాహారం అమృత ఆహారం అనే నినాదంతో పట్టణంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మానస పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే పిరమిడ్ విశ్వశక్తిని విస్తారంగా తీసుకోగలిగిన కట్టడం అని పిరమిడ్లు కూర్చొని జాయిన్ చేయడం ద్వారా మూడు రేట్లు అధికారులు అదేవిధంగా ధ్యానం చేసిన వారిలో పూర్తి ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు.ఆధునిక కాలంలో శాఖాహారం ప్రాశస్త్యం నానాటికి పెరుగుతుంది మారుతున్న ఆహారపు అలవాట్లకు దీని పాత్ర అధికమవుతుందని ప్రపంచవ్యాప్తంగా శాఖాహారానికి డిమాండ్ ఏర్పడిన ప్రస్తుత తరుణంలో జీవహింస వద్దు శాకాహారమే ముద్దు అంటూ చైతన్యపరిచేందుకు దేవరకొండ పట్టణంలో వినూత్నంగా శ్రీ మానస పిరమిడ్ ధ్యాన మందిరం వారు అవగాహన ర్యాలీని చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా మాంసాహారం తో వచ్చే నష్టాలు శాఖాహారంతో వచ్చే ప్రయోజనాలను వివరిస్తూ ప్రస్తుత సమాజంలో మనిషి ఎదుర్కొంటున్న రోగాల నివారణకు శాఖాహారం ఒక్కటే మార్గమని దీనిద్వారా అనేక వ్యాధులకు అనర్థాలకు చెక్ పెట్టవచ్చని వారి తెలిపారు. సమాజంలో మార్పు తేయడమే లక్ష్యంగా మూగజీవాలను ప్రేమించాలని మాంసాహార ప్రియులను శాఖాహారం వైపు మళ్లించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శాఖాహారం దారిలో వెళ్లాలని ప్రతి ఇంటికి ప్రతి విద్యార్థికి చేరేలా ప్రచారం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అంతేకాకుండా ఈ అవగాహన ర్యాలీతో ఇదే ఉత్సాహంతో ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ముందుకెళ్తూ అందరూ శాఖాహారం వైపు రావాలని ఈ అవగాహన ర్యాలీ ఉద్దేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సిహెచ్ పద్మ గుండు వెంకటేశ్వర్లు నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఎన్నికల్లో గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి.

**పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి**

**ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మె కు సిద్ధమవుతాం**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ**



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు, పర్మినెంట్, ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మరియు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్ల నిర్వహణ పన్నుల వసులు తదితర పనులు నిర్వహిస్తు ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీకార్మికుల పట్ల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకొస్తే గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనాలు పెంచుతామని,అర్హత కలిగిన వారిని పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా కష్టాలు పోతాయని ఆశపడ్డ కార్మికులకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి గ్రామపంచాయతీ కార్మికుల పైన ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని,బిల్ కలెక్టర్ కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు. నల్గొండ జిల్లాలో గతంలో ఇచ్చిన సర్క్యులర్లను అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.పోస్టల్ బీమా ఆదివారం సెలవు ఎనిమిది గంటల పని బట్టలు చెప్పులు నూనెలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.మల్టీ పర్పస్ పేరుతో కార్మికులను వేధించడం ఆపాలని,ఎండలు తీవ్రంగా ఉన్నందున ఒక్కపూట పనులే కార్మికులతో చేయించాలని, ఆన్లైన్లో లేని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని కోరారు.ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, పొన్న అంజయ్య, పిసర్వయ్య, ఎర్ర అరుణ,నరసయ్య, జానయ్య,రామలింగయ్య, ఎండి జహీర్ పి చంద్రయ్య, సైదులు, మరియమ్మ, రమేష్ ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ కు వేతనాలు చెల్లించాలని వినతి పత్రం



మిర్యాలగూడ ఏప్రిల్ 16:- (వార్త మిర్రర్) మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత 3 నెలలుగా వేతనాలు రావడం లేదని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక సబ్ కలెక్టరేట్ లో ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ లకు సమర్పించిన వినతిపత్రాలలో కోరారు. 2006 నుండి గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్నామని యూనియన్ నాయకులు అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, పర్మినెంట్ చేస్తామని హామి ఇచ్చి అమలు చేయడం లేదని వారన్నారు. కనీస వేతనం 26,000రూపాయలివ్వాలని, తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు అంకెపాక జనార్ధన్, ప్రధాన కార్యదర్శి ఎస్కే ఫక్రుబాబ,9నాయకులు గుడుగుంట్ల తులసి మధు, సతీష్, మైసయ్య, రాములమ్మ, సైదులు, సాలయ్య , కవిత, అంజి, మోహన్, మంగత, పాల్గొన్నారు.



## ఎల్బీనగర్ నియోజకవర్గ
## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 16 ... ఎల్బీనగర్ నియోజకవర్గం లో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలోఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం ఉదయం హయత్ నగర్ టీ- నగర్ కాలనీలోని మధుయాష్కి గౌడ్ నివాసంనందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బానోత్ సుజాత నాయక్, రాగుల వెంకటేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నేతలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా, సేవాదళ్, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ ప్రతినిధులు హాజరయ్యారు. నియోజకవర్గం లో పార్టీ పటిష్టత కోసం చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. డివిజన్ల వారిగా సమీక్షలు నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడం, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విషయాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించి.. వారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది.



## వివిధ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలోని (ఎస్ లింగోటం, నేలపట్ల, మందోళ గూడెం, మల్కాపురం, అల్లాపురం, ఎనగంటి తండా) లో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గారు ప్రారంభించారు.. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చింతల దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో హరికృష్ణ, ఏఈఓ నాగరాజు, ఏసీ నాయక్, ఉప్పు భద్రయ్య చెన్నగోని అంజయ్య గౌడ్,వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు, ఢిల్లీ చంద్రకళ, చప్పిడి సంజీవరెడ్డి, ఎండి గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, శంకర్ నాయక్, నాయకులు, భీముడి ప్రదీప్, కూర్నాల వెంకటేశం, గంగాపురం గంగాధర్, బుడిగ ఆనంద్, కోడెం రాములు, పాలకుర్ల నరసింహ, తడక వెంకటేష్, చప్పిడి దామోదర్ రెడ్డి, బోరెం శేఖర్ రెడ్డి, యాట నరసింహ, మునుకుంట రాజు గౌడ్, చిలుకూరి మల్లారెడ్డి, భూపాల్ రెడ్డి, అచ్చిరెడ్డి, శ్రీనివాసరావు, అర్ధ వెంకటరెడ్డి, అర్ధ జనార్దన్ రెడ్డి, బొడ్డు జంగయ్య, అచ్చిరెడ్డి, లచ్చు నాయక్, నీలు నాయక్,కాసర్ల, శ్రీనివాస్ రెడ్డి, పాశం సంజయ్ బాబు, గోపబోయిన మహేష్ యాదవ్,తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## ఫీల్డ్ అసిస్టెంట్ కు వేతనాలు చెల్లించాలి..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 16 మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత 3 నెలలుగా వేతనాలు రావడం లేదని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ చౌటుప్పల్ మండల కేంద్రంలోని బుధవారం రోజున తహసిల్దార్ కు వినతి అందజేయడం జరిగింది. 2006 నుండి గ్రామాల్లో ఉపాధి హామీ లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించడం జరుగుతుంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, పర్మినెంట్ చేస్తామని హామి ఇచ్చి అమలు చేయడం లేదని వారన్నారు. కనీస వేతనం 26,000రూపాయలివ్వాలని, తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్ అసిస్టెంట్ల సల్వాది యాదయ్య, నరసింహ, వాణి, జ్యోతి, వరలక్ష్మి, వనజాత, తదితరులు పాల్గొన్నారు..



## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లక్ష్యం:
### - ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి ఏప్రిల్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండల పరిధిలో ని తాండ్ర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ గారి రాజ్యాంగ పరిరక్షణ మరియు గాంధీ గారి శాంతి సందేశం గడప గడపకు వెళ్ళి వివరించే పాదయాత్ర కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి వచ్చి గ్రామంలో కార్యకర్తలతో కలిసి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో గాంధీ,అంబేద్కర్, రాజ్యాంగ, ఫోటోలతో ప్రదర్శించారు. అదేవిధంగా ఎనుముల రేవంత్ రెడ్డి తన చిన్నతనంలో చదివిన తాండ్ర జడ్పీహెచ్ఎస్ పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలు జరగని బీసీ కుల గణన చేసి అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లు ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన కాంగ్రెస్ ప్రభుత్వానికె దక్కిందన్నారు. ఎలక్షన్లో చెప్పిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గడపగడపకు తిరిగి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్ ఠాగూర్, ఆనంద్ గౌడ్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, కాయితీ ఆశాదీప్ రెడ్డి, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు జమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో వారసుల పేర్లు నమోదు చేసి గుర్తింపు కార్డులివ్వాలి

### సభ్యత్వ నమోదును అడ్డుకుంటున్న సభ్యులపై చర్యలు తీసుకోవాలి
### మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 16:- (వార్త మిర్రర్)

మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో వారసుల పేర్లు నమోదు చేయాలని సభ్యులు చింతకాళ్ళ సైదులు, నక్క సైదులు కేసరి వీరప్రసాద్, దుండిగాల రామ్ కోరారు.

మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు బుధవారం ఎన్ఎస్పి క్యాంపు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘంలో 246 మంది సభ్యులు ఉన్నారని, చేపల వేటకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తెలిపారు. సంఘంలో కొంతమంది సభ్యులు చనిపోయారని, చనిపోయిన సభ్యుల స్థానంలో వారి వారసుల పేర్లు నమోదు చేయాలని కోరుతూ జనవరి 3, 2025న సహకార సంఘం పాలకవర్గం సమావేశమై చర్చించి అనంతరం సంఘం మినట్స్ బుక్ లో రాసి హాజరైన సభ్యుల ద్వారా వారసులను సభ్యులుగా తీసుకోవాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. తీర్మానం కాపీ సభ్యుల వివరాలతో జిల్లా మత్స్యశాఖ అధికారి నల్గొండకు అందజేశామని తెలిపారు. ఈ విషయంపై సహకార సంఘంలో చనిపోయిన వారి స్థానంలో కొత్త సభ్యులు పేర్లు నమోదు చేయాలని, మత్స్యశాఖ గుర్తింపు కార్డులు ఇప్పించేందుకు తగు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కు కోరడం జరిగిందన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ నల్లచెరువు వద్ద త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యత పరీక్ష నిర్వహించవలసి ఉండగా కొందరు సభ్యులు బంటు సైదులు, గండేల శ్రీను గోపనబోయిన వెంకన్న, పర్షన బోయిన శంకర్ లు హైదరాబాద్ మత్స్యశాఖ కార్యాలయంలో వృత్తి నైపుణ్యత పరీక్ష జరగకుండా తప్పుడు ఫిర్యాదు చేశారని



ఆరోపించారు. గత 20 సంవత్సరాల నుంచి చనిపోయిన వారి స్థానంలో వారసుల పేర్లు నమోదు కాకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని, అలాంటి వారిపై విచారణ జరపాలని, వారసుల పేర్లు నమోదు చేసి మత్స్యశాఖ గుర్తింపు కార్డు జారీ చేసే విధంగా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని, న్యాయం చేయాలని చింత కాళ్ళ సైదులు, నక్క సైదులు కేసరి వీరప్రసాద్, దుండిగాల రామ్ లు కోరారు. విషయంపై సహకార సంఘ సభ్యులందరూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కు వారసుల పేర్ల నమోదు లిస్టును అందజేసి న్యాయం చేయాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ జిల్లా మత్స్యశాఖ ఉన్నత అధికారికి ఫోన్ చేసి వారసుల పేర్లు సభ్యులుగా నమోదు చేసి మత్స్యశాఖ ద్వారా గుర్తింపు కార్డు జారీ చేయాలని కోరగా సానుకూలంగా అధికారి స్పందించారు, అంగీకరించారని అయితే కొంత మంది కావాలని అడ్డు పుల్ల వేస్తున్నారని ఆరోపించారు.



## ఆదివారం పై హత్యాకాండ నిరసిస్తూ జరిగే సదస్సును విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ

మిర్యాలగూడ ఏప్రిల్ 16:-( వార్త మిర్రర్) మధ్య భారతదేశంలో ఆదివాసులపై హత్యాకాండను నిరసిస్తూ నల్లగొండ పట్టణంలో ఈ నెల 19న ఉమ్మడి ఆదివాసుల హక్కుల పోరాట సంఘీభావ సమితి ఆధ్వర్యంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని సమితి సభ్యులు కోరారు. బుధవారం మిర్యాలగూడలో మానవహక్కుల వేదిక నాయకులు పి.సుబ్బారావు అధ్వర్యంలో ఆయనింట్లో సదస్సు కరపత్రాల ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు, ఆదర్శాలు సంక్షోభంలో పడి పోయాయని, ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి పోయిందని వారన్నారు. మధ్య భారతంలో 18 రకాల ఖనిజ సంపద ఉన్నదని బడా కార్పొరేట్ సంస్థలకు కట్ట బెట్టేందుకు ఆదివాసీలపై హింసాకాండను ప్రోత్సహిస్తూ తరుముతున్నారని వారు ఆరోపించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అండతో ఛత్తీస్గఢ్ సీఎం హత్యాకాండను కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు. దీన్ని ఖండిస్తున్నా మేధావి వర్గంపై తీవ్ర ఒత్తిడీ, అక్రమ అరెస్టులు చేస్తున్నారని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించాలని సుబ్బారావు అన్నారు. కార్యక్రమంలో సమితి కో ఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, డిటిఎఫ్ నాయకులు వై.బిక్షమయ్య, డి.గణేశ్, ముస్లిం విద్యావంతుల వేదిక నాయకులు మౌజం హుస్సేన్, ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు బి.రామయ్య, కిరణ్మయి, కుందా శ్రీనివాస్, ఎండీ.ఖాదర్ లున్నారు.




## బీఆర్ఎస్ 25 రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలి ...బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య పిలుపు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 16 ....హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిందన్నారు. అధినేత కేసీఆర్ పదేండ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. రజతోత్సవ మహాసభ నిర్వహణ ఏర్పాట్లను చూసి కాంగ్రెస్ నేతల్లో భయం మొదలైందని చెప్పారు. అధికారంలోకి రానున్నది బీఆర్ఎస్ పార్టీనేనన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ నాగరాజ్ రమేష్ మల్లేష్ వెంకట్ మురళి ప్రశాంత్ యుగేందర్ శ్రీకాంత్ విజేందర్ తదితరులు పాల్గొన్నారు




## ఇప్పుడు బ్లింకింట్ ద్వారా కేవలం 10 నిమిషాల్లోనే ఎయిర్‌టెల్ సిమ్ కార్డ్!

బ్లింకిట్ అనేది 2013లో ప్రారంభమైంది. 2022లో ఫుడ్ డెలివరీ చైన్ జొమాటో బ్లింకిట్‌ను కొనుగోలు చేసింది. బ్లింకిట్ సేవ నేడు కేరళతో సహా వివిధ ప్రదేశాలలో అందుబాటులో ఉంది. బ్లింకిట్ కిరాణా సామాగ్రితో సహా అవసరమైన వస్తువులను 10 నిమిషాల్లో డెలివరీ చేస్తామని..ప్రముఖ టెలికాం సర్వీస్ ఎయిర్‌టెల్ డెలివరీ సర్వీస్ బ్లింకిట్‌తో సహకారాన్ని ప్రకటించింది. 10 నిమిషాల్లో ఇళ్లకు సిమ్ కార్డులను డెలివరీ చేయడానికి ఎయిర్‌టెల్ బ్లింకిట్‌తో ఒప్పందం ప్రకటించింది. ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ సిమ్ కార్డులు మీ ఇంటికి డెలివరీ అవుతాయి. ఈ సేవ కోసం మీరు చాలా తక్కువ మొత్తాన్ని మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని ఎయిర్‌టెల్ ప్రకటించింది.




## ఈనెల 22 23న ఐసీసీటీ జహీర్ మెమోరియల్ స్కూల్ గ్రౌండ్ లో స్టార్టప్ కంక్లేవ్ 2025

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 16.... క్యాటలైజింగ్ ఇన్నోవేషన్ కనెక్టింగ్ సిస్టమ్స్ అనే అంశంపై స్టార్టర్ కాంక్లేవ్ హైదరాబాద్ 2025 పేరిట రెండు రోజుల కాంక్లేవ్ ను ఏప్రిల్ 22, 23 వ తేదీలలో తార్నాక లోని సిఎస్ఐఆర్ ఐఐసిటిలో నిర్వహించనున్నారు. ఈ మేరకు కాంక్లేవ్ కు సంబంధించిన వివరాలను ఐఐసిటి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఎస్ఐఆర్ ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిసిఎంబి డైరెక్టర్ వినయ్ నందికూరి, ఎన్జీఆర్ఏ డైరెక్టర్ డా. ప్రకాష్ కుమార్ వెల్లడించారు. వారు మాట్లాడుతూ కాంక్లేవ్ ను ఐఐసిటి, సిసిఎంబి, ఎన్జిఆర్ఐ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా స్టార్టప్ ఎకో సిస్టం పెంపొందించడానికి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా అనే పిలుపుకు అనుగుణంగా భారతదేశ పరిశోధన సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో ఆవిష్కరణ వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ఈ సమావేశం ముఖ్యలక్ష్యం అన్నారు. కాంక్లేవ్ ను ఏప్రిల్ 22వ తేదీన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. అదేరోజు సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కలైసెల్వి ప్రత్యేక ప్రసంగం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 23వ తేదీన జరిగే కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరుకానున్నట్లు వివరించారు. కాంక్లేవ్ సిఎస్ఐఆర్ ఆధారిత స్టార్టప్ లు, సాంకేతికతలను ముఖ్యంగా హైదరాబాదులోని మూడు సిఎస్ఐఆర్ ల్యాబ్ ల ద్వారా పెంపొందించబడిన వాటిని హైలెట్ చేస్తుందన్నారు. ఈ సదస్సుకు పరిశోధకులు, పెట్టుబడి దారులు, యువ మేధావులు, పెద్దఎత్తున వస్తారని పేర్కొన్నారు.



## అమెరికాపై సరికొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తున్న డ్రాగన్. అసలు చైనా వ్యూహం ఏంటి..?

సుంకాల సెగతో హీట్ పుట్టిస్తున్న ట్రంప్ నిర్ణయాలు పారిశ్రామిక ప్రగతిని అడ్డుకుంటుందనే చర్చ జరుగుతోంది. టారిఫ్‌ల పెంపుతో చైనా నుంచి దిగుమతి చేసుకునే మెటల్ కాస్ట్ పెరుగుతుందని.. దీంతో వినియోగదారులపై అధిక భారం పడుతుందని ఇప్పటికే కంపెనీలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పుడు ఏకంగా చైనా ఎగుమతులే నిలిపివేయడంతో అమెరికా ఏం చేయబోతుందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా కనిపిస్తోంది.అమెరికా %-% చైనా మధ్య ట్రేడ్ వార్ పీక్స్‌కి వెళ్తోంది. టారిఫ్‌లలో ఇరు దేశాలు తగ్గబోమని తేల్చేస్తూ.. ఉద్రిక్త పరిస్థితులను అంతకంతకు పెంచుతున్నాయి. ఈ క్రమంలో చైనా కీలక ఖనిజాల ఎగుమతిని నిలిపివేసింది. వెపన్స్, ఎలక్ట్రానిక్స్, కార్లు, విమానాలు, సెమీ కండక్టర్ల తయారీలో కీలకమైన ఖనిజాల ఎగుమతులను నిలిపివేసింది. చైనా కొత్త ఎగుమతి విధానాన్ని రూపొందిస్తుండటంతో అమెరికా ఇబ్బందికర పరిస్థితుల్లో పడటం ఖాయంగా కనిపిస్తోంది.ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా %-% చైనా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకి ముదురుతోంది. ఈసారి చైనా ఓ కొత్త ఆయుధాన్ని బయటకు తీసింది. అదే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్. ఈ ఖనిజాలు లేకుంటే ఆధునిక ప్రపంచ స్తంభించిపోతుంది. కార్ల తయారీ నుంచి క్షిపణుల వరకు.. స్మార్ట్ ఫోన్ల నుంచి విమానాల వరకు.. ప్రతిదీ ఈ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌తోనే తయారవుతాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా వస్తువులపై ప్రతీకార పన్నులు పెంచడంతో డ్రాగన్ కంట్రీకి కోపం వచ్చింది. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఎగుమతి నిలిపివేసింది. దీంతో అమెరికాలో ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఆయుధ పరిశ్రమలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి.ప్రపంచంలో 90-శాతం రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ చైనాలోనే ఉత్పత్తి అవుతున్నాయి. అమెరికాలో ఒక్క గని మాత్రమే ఉంది. దీంతో అగ్రరాజ్యం పూర్తిగా చైనాపైనే ఆధారపడాల్సి వస్తోంది. శాశ్వత అయస్కాంతాల్ను, ఇతర ఉత్పత్తుల ఎగుమతిని కూడా చైనా నిలిపివేయడంతో వీటిని భర్తీ చేయడం అమెరికాకు కష్టమే. ఈ నిర్ణయం రెండు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను మరింత పెంచింది.కేవలం అమెరికాకు మాత్రమే కాకుండా మిగతా దేశాలకు కూడా చైనా ఎగుమతులు నిలిపివేసింది. ఖనిజాల తవ్వకం.. ప్రాసెసింగ్‌పై తన ఆధిపత్యాన్ని చూపించేందుకు చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్టు క్లియర్‌గా కనిపిస్తోంది. అమెరికా కొన్ని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నిల్వ చేసినప్పటికీ.. అది సైనిక కాంట్రాక్టర్లకు శాశ్వతంగా సరఫరా చేయడానికి ఏమాత్రం సరిపోదు. హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌పై ఆంక్షలు చాలా కీలకంగా మారాయి.